www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం... తెలుగు దిన పత్రిక

తెలంగాణ | బుధ వారం, 14 డిసెంబర్ 2022 | ఎడిటర్ : గోసుకొండ వృద్విరాజు | సంపుటి - 07, సంచిక-209 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## బిఆర్ఎస్ కార్యాలయంలో హోమాలు

### ప్రారంభమైన రాజశ్యామల యాగం

**న్యూఢిల్లీ, డిసెంబర్13 (సమ సమాజం):** దేశం సుభిక్షంగా ఉండాలని, బీఆర్ఎస్ పార్టీ విజయవంతం కావాలని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీలో రాజశ్యామల యాగం ప్రారంభించారు. ఈ యాగం కోసం ఢిల్లీలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ముందుగానే ప్రత్యేక యాగశాలను నిర్మించారు. ఇతర ఏర్పాట్లు అన్నీ పూర్తిచేశారు. ఈ యాగం పలువురు బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వచ్చారు.మంగళవారం ఉదయం 11 గంటలకు 12 మంది ఋత్విక్కులు గణపతి పూజతో రాజశ్యామల యాగానికి శ్రీకారం చుట్టారు. యాగ నిర్వహణ కోసం వారు సోమవారమే ఢిల్లీకి చేరుకున్నారు. పుణ్యహవాచనం, యాగశాల ప్రవేశం, చండీ పారాయణం, మూలమంత్ర జపాలు నిర్వహిస్తున్నారు. బుధవారం నవ చండీహోమం, రాజశ్యామల హోమం అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. శృంగేరిపీఠం గోపీకృష్ణశర్మ, ఫణి శశాంకశర్మ ఆధ్వర్యంలో యాగాలు జరుగుతున్నాయి.ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సోమవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఆవిర్భావం అనంతరం ఆయన ఢిల్లీకి రావడం ఇదే



3వ

## ఐదేళ్లలో 10 కోట్ల లక్షల రుణాలు మాఫీ

ఐదేళ్లలో 6.59 లక్షల కోట్ల రుణాలు రికవరీ

రాజ్యసభలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబర్13 (సమ సమాజం):** బ్యాంకులన్నీ కూడా బడా బాబులకు ఏటీఎం మాదిరిగా పని చేస్తున్నాయని చెప్పక తప్పదు. ఫార్మాలిటీ పేరుతో కొన్ని పత్రాలను తీసుకొని వేల కోట్ల రూపాయలను మంజూరు



3వ

## న్యూ ఇయర్ వేడుకల్లో యధావిధిగా ఆంక్షలు



**హైదరాబాద్, డిసెంబర్13 (సమ సమాజం):** మాదాపూర్ జోన్ పరిధిలో డిసెంబర్ థర్టీ ఫస్ట్ నైట్ వేడుకలు, న్యూ ఇయర్ ఈవెంట్లను అర్ధరాత్రి 1 గంటలోగా ముగించాలని మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు. గతంలో ఉన్ననిబంధనలే ఉంటాయని వెల్లడించారు. ఈవెంట్ ఆర్గనైజర్లు, హోటల్స్, రెస్టారెంట్లు, గేటెడ్ కమ్యూనిటీ ప్రతినిధులు, ఓనర్లతో న్యూ ఇయర్ వేడుకల నిర్వహణపై ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శిల్పవల్లి మాట్లాడుతూ.. 2023 న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించే ఆర్గనైజర్స్ కచ్చితంగా అర్ధరాత్రి 1 గంటలోగా ఈవెంట్‌ను కంప్లీట్ చేయాలన్నారు. ఈవెంట్లకు పరిమితికి మించి టికెట్లు, పాస్‌లు, కూపన్లు

3వ



## రూ.2000 నోట్లను నిలిపివేయాలి

రాజ్యసభలో బీజేపీ ఎంపీ సుశీల్ కుమార్ మోదీ డిమాండ్

**న్యూఢిల్లీ, డిసెంబర్13 (సమ సమాజం):** 2000 రూపాయల నోట్లను నేర కార్యకలాపాలు అక్రమ వ్యాపారంలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని, కాబట్టి ప్రభుత్వం దాని వినియోగాన్ని దశలవారీగా నిలిపివేయాలని బీజేపీ ఎంపీ సుశీల్ కుమార్ మోదీ డిమాండ్ చేశారు. పింక్ కలర్ రూ.2000 నోట్లు మార్కెట్‌లో కనిపించడం చాలా అరుదుగా మారింది. ఏటీఎం నుంచి ఈ నోటు బయటకు రావడం లేదని, ఇక చెల్లుబాటు కాదనే ప్రచారం జరుగుతోందని అన్నారు. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నవంబర్ 8, 2016న నోట్ల

3వ

## ఘాట్ రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించారా?

కొండగట్టుకు రూ.100 కోట్లు ఎలా ఇస్తారు?

కేసీఆర్ కుటుంబం ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరం

ప్రభుత్వంపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం

**కొండగట్టు, డిసెంబర్13 (సమ సమాజం):** కొండగట్టు బాధితులను ముఖ్యమంత్రి కేసీఆర్? ఆదుకుంటే ఆయన ఫ్లెక్సీలకు పాలభిషేకం చేస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నారు. మహాసంగ్రామ యాత్రలో భాగంగా జగిత్యాల జిల్లాలో పాదయాత్ర చేస్తోన్న బండి.. కొండగట్టు బాధితులను పరామర్శించారు. అనంతరం మాట్లాడిన ఆయన.. కేసీఆర్?తో పాటు ఎమ్మెల్సీ కవితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బాధితులను పరామర్శించని సీఎం.. అభివృద్ధికి రూ. 100 కోట్లు ఇస్తాననడం హాస్యాస్పదం' జగిత్యాల జిల్లా కొండగట్టు బాధితులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ముఖ్యమంత్రి కేసీఆర్?తో పాటు ఎమ్మెల్సీ కవితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా



3వ

## మేఘా కృష్ణారెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

**మంగళగిరి, డిసెంబర్13 (సమ సమాజం):** మంగళగిరిలోని ఎన్నారై ఆసుపత్రి వివాదం రోజుకో మలుపు తిరుగుతోంది. రెండు గ్రూపులుగా విడిపోయిన ఆస్పత్రి డైరెక్టర్లు ఒకరిపై మరొకరు పైచేయి సాధించేందుకు హోరాహోరీగా తలపడుతున్నారు. ఆస్పత్రి డైరెక్టర్లలోని ఒక వర్గం మేఘా ఇంజనీరింగ్ కృష్ణారెడ్డికి రూ.630 కోట్లకు ఆసుపత్రిని కట్టబెట్టే ప్రయత్నం చేయబోయింది. దీన్ని మరో వర్గం తీవ్రంగా వ్యతిరేకించింది. ఉన్న డైరెక్టర్లలో ఎక్కువమంది ఆసుపత్రి అమ్మకాన్ని వ్యతిరేకించడంతో రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి అబ్జర్వర్ ను నియమించారు. అబ్జర్వర్ వల్ల ప్రయోజనం ఉండదని భావించిన మేఘా కృష్ణారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్



3వ

## శబరిమలలో ప్రతీరోజూ 90వేల మందికే అనుమతి



**శబరిమల, డిసెంబర్13 (సమ సమాజం):** కేరళలోని శబరిమల అయ్యప్ప క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. సోమవారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 1,07,260 మంది భక్తులు దర్శనం కోసం ముందస్తు బుకింగ్ చేసుకున్నారు. ఈ సీజన్‌లో ఇదే అత్యధికం కాగా, లక్ష మార్కు దాటడం మాత్రం ఇది రెండోసారి. ఇదిలాఉంటే శనివారం ఒక్కరోజే లక్షమందికిపైగా భక్తులు బుకింగ్ చేసుకోగా 90వేల మంది ఆలయాన్ని దర్శించినట్లు సమాచారం. ఇలా విపరీతమైన రద్దీని నియంత్రించే క్రమంలో కొందరు భక్తులతో పాటు పోలీసు సిబ్బందికి గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. శబరిమలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకొనేందుకు సోమవారం ప్రభుత్వం కీలక నిర్ణయ తీసుకుంది. శబరిమలలోని అయ్యప్ప పుణ్యక్షేత్రానికి తీర్థయాత్రకోసం వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేరళ ప్రభుత్వం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతీరోజూ 90వేల మంది యాత్రికులను

3వ



## భారత్-చైనా సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం

అరుణాచల్ ప్రదేశ్‌పై కంబాట్ ఎయిర్ పాట్రోల్స్

3వ

## హైదరాబాద్ లో రెచ్చిపోయిన ప్రేమోన్మాది

ప్రియురాలిపై కత్తితో సందీప్ దాడి



**హైదరాబాద్, డిసెంబర్13 (సమ సమాజం):** తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకు దారుణాలు పెరిగిపోతున్నాయి. నేటి తరం యువత ప్రేమ పేరుతో దారుణాలకు ఒడిగడుతున్నారు.

3వ

## ప్రభుత్వ ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిచ్చిన న్యాయమూర్తి

**హన్మకొండ, డిసెంబర్13 (సమ సమాజం):** ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ న్యాయమూర్తి పాపకు జన్మనిచ్చారు. హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో న్యాయమూర్తి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ న్యాయస్థానంలో విధులు నిర్వహిస్తున్న జిల్లా జూనియర్ సివిల్ జడ్జి శాలిని హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. న్యాయమూర్తికి వైద్య పరీక్షలు చేసి శాస్త్ర చికిత్స చేశారు. పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. హన్మకొండ తమ స్వస్థలమని, ప్రతినెల వైద్య పరీక్షల కోసం వస్తానని... గతంలో ఇక్కడ

2వ

## బీఆర్ఎస్ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల తొలగింపు

**న్యూఢిల్లీ, డిసెంబర్13 (సమ సమాజం):** దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) జాతీయ కార్యాలయం మార్గంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగులను న్యూ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్(ఎన్డీఎంసీ) అధికారులు మంగళవారం తొలగించారు. బుధవారం బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం సందర్భంగా ఆ పార్టీ నేతలు భారీ హోర్డింగులను రోడ్లకు ఇరువైపులా ఏర్పాటు చేశారు. అయితే, ఢిల్లీ విమానాశ్రయానికి వెళ్లే



3వ

## సంపాదకీయం

### చైనా ఎప్పటికీ పక్కలో బల్లెమే !

చైనా ఎప్పటికీ నమ్మదగిన దేశంకాదు. చైనా సరిహద్దుల్లో నమ్మకంగా ఉండాల్సిన అవసరం ఎప్పుడూ రాదు. ఇతరదేశాల సరిహద్దులను ఆక్రమించుకోవడంలో అది ఎప్పుడూ కన్నేసిఉంటుంది. బ్రిటిష్ సామ్రాజ్య వాదాన్ని మించి చైనా దూకుడుగా ప్రవర్తిస్తోంది. భారత సరిహద్దుల్లో ఎల్లవేళలా ఉద్రిక్తతలు సృష్టించడం అలవాటుచేసుకుంది. ఈ క్రమంలోనే తాజాగా అరుణాచల్ ప్రదేశ్ తూర్పుకొండల్లో నెత్తురు చిందించింది. భారత్ చైనా సరిహద్దుల్లో మరో గాల్వాన్ ఘటన ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. తాజా ఘటన తో తవాంగ్ సెక్టార్ రణక్షేత్రంగా మారింది. ఒక్కరో ఇద్దరో కాదు వందలాది మంది సైనికులు కలబడ్డారు. ఎక్కడైతే ఆయుధాలు నిషేధమో అక్కడే మరోసారి ఆయుధ ప్రయోగం చేసింది చైనా.. అయితే యుద్ధ రక్కసి డ్రాగన్ కుట్రలను ధీటుగా ఎదుర్కొన్నాయి భారత సైనిక సింహాలు. భారత్ చైనా సరిహద్దుల్లో మంచుకొండల్లో వేడి నెత్తురు పారింది. డిసెంబర్ 9న ఒకసారి డ్రాగన్ భారత సైన్యాన్ని రెచ్చగొట్టేయత్నం చేసింది. మరోసారి డిసెంబర్ 11న అదే తీరున డ్రాగన్ విఫలయత్నం చేసింది. భారత సైన్యాన్ని ఉసిగొల్పి.. దాడులకు పాల్పడింది. భారత్–చైనా సరిహద్దుల్లో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు దేశాల సైనికుల మధ్య ఈ నెల 9న జరిగిన ఘర్షణలో మన సైనికులు గాయపడ్డారని భారత సైన్యం ధ్రువీకరిం చింది. అటు చైనా సైన్యంలో భారీ సంఖ్యలో క్షతగాత్రులైనట్టు తెలుస్తోంది. దీని తరువాత రెండు వైపుల నుంచి ఫ్లాగ్ మీటింగ్ జరిగిందని.. ఆ తర్వాత చైనా దళాలు వెనక్కి తగ్గాయని పేర్కొంది. భారత్ చైనాల మధ్య సరిహద్దు సమరంలో.. ఏక్షణంలో ఏం జరుగుతుందోనన్న ఉద్రిక్తత నెలకొంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో భారత్, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణతో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ సహా ఆయా పార్టీల నేతలు దీనిపై పార్లమెంట్లో చర్చికు పట్టుబట్టాయి. ప్రభుత్వం చైనాకు కఠినంగా సమాధానం చెప్పాలని డిమాండ్ దేశవ్యాప్తంగా వస్తోంది. భారత్–చైనా సరిహద్దు సమస్యను మోదీ ప్రభుత్వం అణిచివేస్తోందని, దీని కారణంగానే బీజింగ్ ధైర్యంగా వ్యవహరిస్తోందని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. తవాంగ్ ఘటన గురించి ప్రభుత్వం పార్లమెంటుకు వివరించాలని కోరారు. ఇకపోతే జవాన్ల త్యాగాలను కీర్తిస్తూ అరవింద్ కేజ్రీవాల్ ట్విట్ చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. 2020 జూన్‌లో గాల్వాన్ లోయలో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. చైనా సైనికుల దుశ్చర్యకు దాదాపు 20 మందికి పైగా సైనికులు వీరమరణం పొందారు. చైనా వైపు కూడా భారీగానే ప్రాణ నష్టం వాటిల్లింది. ఈ భీకర ఘర్షణ తర్వాత భారతదేశం చైనాల మధ్య సంబంధాలు గణనీయంగా దెబ్బతిన్నాయి. అయితే తాజా ఘటనలు కూడా రెచ్చగొట్టేలా ఉన్నాయి. చైనా ఎప్పటికీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతూనే ఉంటుంది. సైనికంగా బాగా బలంగా ఉన్న చైనా అడపా దడపా ఇలాంటి హెచ్చరికలు చేస్తోంది. అయితే భారత్ కూడా గట్టిగానే సమాధానం ఇస్తోంది. చర్చలతో లాభం లేదని భారత్ గుర్తించాలి. సరిహద్దుల్లో గట్టి సమాధానం ఇవ్వాల్సి ఉంది. ఇటీవలే చైనా యుద్ధం 60 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆ యుద్ధం గురించి దేశం ఎప్పుడూ మరవరాదు. ఆనాటి జ్వాలలు ఇప్పటికీ పూర్తిగా సమసిపోలేదని తాజా ఘటనలు పదేపదే రుజువుచేస్తూనే ఉన్నాయి. అప్పటి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. యుద్ధచరిత్రను సమీక్షించుకోవడం అవసరమే. తప్పులు దిద్దుకుని కొత్త అధ్యాయం ఆరంభించటం అవసరం. రెండు దేశాల మధ్య పొడవైన సరిహద్దు వుంది. దాన్ని స్పష్టంగా గుర్తించ లేదు. నేటికీ నిర్వచించ లేదు.1959- 62 మధ్య కాలంలో వివాదాస్పదమైన ప్రాంతాలలో ఒకటిగా వున్న పశ్చిమ సెక్టార్‌లోని గాల్వన్ లోయ వద్ద, నాలుగు దశాబ్దాల సాపేక్ష ప్రశాంతత తరువాత, 2020లో మళ్ళీ హింస

చెలరేగింది. అంటే ఇన్ని సంవత్సరాల ప్రశాంత సమయంలో కూడా సరిహద్దులు నిర్ణయించు కోలేక పోయాము. తూర్పు సెక్టార్‌లో బ్రిటిష్ ఇండియా –టిబెట్‌ల మధ్య మెక్ మహోన్ గీసిన రేఖను, సిమ్లా కన్వెన్షన్‌ను చైనా ఎన్నడూ గుర్తించ లేదు. 1954లో నెహ్రూ ప్రభుత్వం చైనాతో 'టిబెట్ వాణిజ్య ఒప్పందం' పై సంతకం చేసింది. సరిహద్దు సమస్యను లేవనెత్తడానికి భారత దేశానికి ఇది ఒక అవకాశం, కానీ భారత్ ఆ ప్రస్తావన చేయలేదు. అప్పటికే మెక్ మహోన్ రేఖను భారత అంతర్జాతీయ సరిహద్దుగా బహిరంగంగా ప్రకటించామన్నది నెహ్రూ వైఖరి. దాన్ని చైనా ఏనాడూ ఒప్పుకోలేదు. కనుక సరిహద్దుల గురించి చర్చిం చడం ఎప్పటికైనా మంచిది. టిబెట్ చైనాలో అంతర్భాగం అని ప్రకటించిన తరవాత దానిని గుర్తించడం ద్వారా భారత్ పొరపాటు చేసింది. సరిహద్దు సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవటానికి, ఇచ్చి పుచ్చుకునే ధోరణితో చైనా ఏనాడూ చొరవ చూపడం లేదు. దాడులతో దారికి తెచ్చుకోవాలన్న ప్రయత్నాలు కనిపిస్తున్నాయి. నెహ్రూ విదేశాంగ విధానం కూడా దెబ్బతీసింది. అక్సాయ్ చిన్ అని పిలువబడే 15,000 చదరపు మైళ్ళ ప్రాంతం నిర్వాసిత ప్రాంతం, అక్కడ ఒక్క గడ్డిపరక కూడా పెరగదు, వాస్తవానికి ఆ పర్వత ప్రాంతంలోకి భారతదేశానికి ప్రవేశం లేదని నెహ్రూ పలుమార్లు అంతకు ముందు పేర్కొన్నారు. దీనిని స్వాధీనం చేసుకునే అవకాశం కానరావడంలేదు. నెహ్రూ అహంభావం వల్ల, చైనాపై వున్న తప్పుడు అంచనాల వల్ల జరిగిందని వారు చెబుతున్నారు. కానీ అప్పటి అమెరికా ప్రభుత్వ అభిప్రాయాలు, సోవియట్- చైనా విభేదాల నేపథ్యంలో సోవియట్, ఇండియా పాలకులపై చూపిన ప్రభావాల పాత్రను కూడా పరిగణించాలి. ఈ క్రమంలోనే ప్రాంతీయ ఆధిపత్య శక్తిగా ఎదగాలనే తాపత్రయంతో చైనా దుందుడుకు విధానాలను అనుసరిస్తున్నది. దేశంలో రాజకీయపార్టీలు కూడా చైనాతో సమస్య పరిష్కారం కంటే తమ రాజకీయ ప్రయోజనమే ముఖ్యం అని భావిస్తున్నాయి.

పృధ్విరాజ్ గోసుకొండ



## చైనా పేరు చెబితేనే ప్రధాని మోదీ భయపడుతున్నారు

**ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ విమర్శలు**

హైదరాబాద్,డిసెంబర్13(సమ సమాజం): గల్వాన్ ఘర్షణలు జరిగిన 30 నెలల తరువాత ఇరు దేశాల మధ్య ఘర్షణలు తలెత్తాయి. ప్రస్తుతం ఈ ఘర్షణలపై పొలిటికల్ వివాదం రాజుకుంటోంది. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. డిసెంబర్ 6న ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ తలెత్తితే.. డిసెంబర్ 9న కేంద్ర రక్షణశాఖ మంత్రి ప్రకటన చేయడాన్ని తప్పుపడుతున్నాయి విపక్షాలు. రాజకీయ నాయకత్వాన్ని ప్రదర్శించడంతో ప్రధాని నరేంద్రమోదీ విఫలం అవుతున్నారని..ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ విమర్శించారు. డిసెంబర్ 6న ఘర్షణ జరిగితే.. డిసెంబర్ 9న ప్రకటన చేశారని.. మీడియా రిపోర్ట్ చేయకపోతే మీరు దీనిపై మాట్లాడేవారు కాదని మండిపడ్డారు. అన్ని పార్టీలను ఘర్షణ జరిగిన ప్రదేశానికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. చైనా పేరు చెబితేనే ప్రధాని భయపడుతున్నారని.. చైనా గురించి మాట్లాడేందుకు ఆయన ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు. జమ్మూ కాశ్మీర్ మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఈ ఘటనపై స్పందించారు. పొరుగు దేశాలతో భారత్ సత్సంబంధాలు కొనసాగించలేవకపోవడం విచారకరం అని అన్నారు. పాకిస్తాన్ తో మా సంబంధాలు బాగా లేవని.. కానీ చైనాతో కూడా మనకు మంచి సంబంధాలు లేవని అన్నారు. మాజీ ప్రధాని దివంగత ఏజీ అటల్ బీహారీ వాజ్ పేయి స్నేహితులను మార్చుకోవచ్చు అని.. మన పొరుగువారిని మార్చుకోలేమని అన్నారనే వ్యాఖ్యలను గుర్తు చేశారు. అరుణాచల్ ప్రదేశ్ ఘర్షణలపై స్పష్టత ఇవ్వడానికి అవకాశం ఇస్తామని సభా నాయకుడు, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ తో చెప్పినప్పటికీ.. అధికార పార్టీ మా మాట వినేందుకు సిద్ధంగా లేదని.. ఇది దేశానికి మంచింది కాదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం మన సైనికులతో ఉంటాం అని అన్నారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తన ప్రకటన చదివి బయటకు వెళ్లారని.. ఎలాంటి చర్చకు సిద్ధంగా లేరని విమర్శించారు.

## బీఆర్ఎస్‌తో కొత్త చరిత్ర సృష్టిస్తాం

**చాలా రాష్ట్రాల నుంచి త్వరలో పార్టీలోకి చేరికలు**

**బతుకమ్మను, మహిళలను బండి అవహేళన చేస్తున్నారు**

**టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



హైదరాబాద్,డిసెంబర్13(సమ సమాజం): "భారత్ రాష్ట్ర సమితి" ప్రకటనతో బీజేపీ బ్రెయిన్ డ్యామేజ్ అయిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దేశంలో భారత్ రాష్ట్ర సమితితో కొత్త చరిత్ర సృష్టిస్తామన్న ఆమె.. రానున్న రోజుల్లో చాలా రాష్ట్రాల నుంచి తమ పార్టీలోకి చేరికలు ఉంటాయని తెలిపారు. మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడిన కవిత.. బతుకమ్మను, మహిళలను బండి సంజయ్ అవహేళన చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్?ఎస్?)తో కొత్త చరిత్ర సృష్టిస్తామని టీఆర్?ఎస్? ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రానున్న రోజుల్లో చాలా రాష్ట్రాల నుంచి తమ పార్టీలోకి చేరికలు ఉంటాయని చెప్పారు. మీడియాతో ఇష్టాగోష్టిలో ఆమె మాట్లాడారు. మహిళలను భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అవహేళన చేస్తున్నారని కవిత ఆరోపించారు. సరైన సమయంలో భాజపాకు బుద్ధి చెబుతామన్నారు. బతుకమ్మను కూడా బండి సంజయ్ అవమానించారన్నారు. యాగాలు చేయడం కేసీఆర్‌కు కొత్త కాదు.. "భారత్ రాష్ట్ర సమితి ప్రకటనతో భాజపా బ్రెయిన్ డ్యామేజ్ అయింది. ప్రధాని మోదీ.. మమతా బెనర్జీని, బండి సంజయ్ నన్ను అవహేళన చేశారు. పశ్చిమ్‌బెంగాల్ ఎన్నికల్లో భాజపాకు ప్రజలు బుద్ధి చెప్పారు. తెలంగాణలోనూ ఆ పార్టీకి బుద్ధి చెప్తారు. యాగాలు చేయడం సీఎం కేసీఆర్‌కు కొత్త కాదు. భారాసకు దైవశక్తి అవసరం కాబట్టే యాగాలు చేస్తున్నాం. రానున్న రోజుల్లో మా పార్టీలోకి చాలా రాష్ట్రాల నుంచి చేరికలు ఉంటాయి. జాతీయ స్థాయిలో భాజపాకు భారాస ప్రత్యామ్నాయం కాబోతోంది. భాజపా వ్యతిరేక కూటములను ఏకం చేస్తాం. ఇతర రాష్ట్రాల్లో అక్కడి పరిస్థితులను బట్టి వ్యూహాలను ఖరారు చేస్తాం. అర్వింద్ ఎక్కడ పోటీ చేసినా వెళ్లి ఓడిస్తా.. భాజపా రణనీతిలో దర్యాప్తు సంస్థలు భాగమని ప్రజలకు తెలుసు. ఆ విషయంలో భయపడేది లేదు. భారత్ జాగృతి ద్వారా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు చేపడతాం. రాష్ట్రంలో తెలంగాణ జాగృతి యథావిధిగా కొనసాగుతుంది. ఏపీలో ఎన్నికలకు సమయం ఉన్నందున ఇంకా అక్కడ మా వ్యూహాలు ఆలోచించలేదు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ పోటీ చేస్తా. భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ ఎక్కడ పోటీ చేసినా అక్కడికి వెళ్లి ప్రచారం చేసి ఆయన్ను ఓడిస్తా" అని కవిత వ్యాఖ్యానించారు. నిన్న పార్లమెంటులో భాష విషయంలో నిర్మలాసీతారామన్ చేసిన వ్యాఖ్యలపై కవిత స్పందించారు. నిర్మలా సీతారామన్ వీక్ హిందీ గురించి కాకుండా.. వీక్ రూపి గురించి స్పందిస్తే మంచిదని సూచించారు.

## పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ గిరిజనులకు అన్యాయం

**కేంద్రప్రభుత్వం మళ్ళీ మోసం చేసింది**

**గిరిజన రిజర్వేషన్లు 10 శాతం పెంచాలని కేసిఆర్ ఆలోచన**

**రిజర్వేషన్ల పెంపుపై బండి సంజయ్, కిషన్ రెడ్డిల వైఖరీ చెప్పాలి**

**తెలంగాణ మంత్రి సత్యవతి రాథోడ్ డిమాండ్**

హైదరాబాద్,డిసెంబర్13(సమ సమాజం): రిజర్వేషన్ల పెంపుపై తెలంగాణ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం మళ్ళీ పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ గిరిజనులకు అన్యాయం చేసిందన్నారు. గిరిజన రిజర్వేషన్లు 10 శాతం పెంచాలని కేసిఆర్ ఆలోచన చేశారని, సెప్టెంబర్ 17న గిరిజన బంజారా భవన్లు ప్రారంభించి 10 శాతం పెంచుతామని సీఎం కేసిఆర్ సభలో ప్రకటన చేశారన్నారు. సుప్రీం కోర్టులో కేసు ఉందని, కేంద్ర మంత్రి అర్జున్ ముండా పార్లమెంట్ లో ప్రకటన చేశారని, 9వ షెడ్యూల్ లో పెట్టి రాష్ట్రపతి చేత ఆమోదం తెలపాలని చెప్పినా కేంద్రము నుంచి స్పందన లేదని ఆమె మండిపడ్డారు. ఇన్ని రోజులు మీరు చెప్పింది అబద్దం అని క్షమాపణ చెప్తారా? అని ఆమె ప్రశ్నించారు. కేంద్రం గిరిజన రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోకపోతేత బీజేపీ నేతలను తెలంగాణలో తిరగనివ్వరని ఆమె ధ్వజమెత్తారు. కచ్చితంగా అడ్డుకుంటామని, గిరిజన రిజర్వేషన్ల పెంపుపై బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీయం బాపు రావు వైఖరీ ఏంటో చెప్పాలన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే ఓట్లు వేయించుకోవడానికి గిరిజనులను చూస్తున్నారు తప్ప పట్టించు కోవడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే.. తెలంగాణలో గిరిజన రిజర్వేషన్లను పెంచుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే.. సుప్రీంలో ఉన్న కేసుల పరిష్కారం తర్వాతే గిరిజన రిజర్వేషన్ల పెంపుపై నిర్ణయం తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. తెలంగాణలో గిరిజన రిజర్వేషన్ల పెంపు బిల్లు కేంద్ర ప్రభుత్వానికి అందిందనీ.. తెలంగాణ బీసీ, ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు 2017లో హెూంశాఖకు చేరిందన్నారు. ప్రస్తుతం ఈ రిజర్వేషన్ల కేసు సుప్రీంలో పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. సుప్రీం కోర్టులో కేసుల పరిష్కారం తర్వాతే రిజర్వేషన్ల పెంపుపై నిర్ణయం తీసుకుంటామని లేఖలో వివరించింది కేంద్రం.

### ప్రభుత్వ ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిచ్చిన న్యాయమూర్తి

(మొదటి పేజి తరువాయి) కోర్టులో విధులు నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆమెకు వైద్యులు కేసీఆర్ కిట్ అందజేశారు. సర్కారు దవాఖానలో పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం కార్పొరేట్ తరహాలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని ఆ నమ్మకంతోనే ఇక్కడ అడ్మిట్ అయినట్లు జడ్జి శాలిని పేర్కొన్నారు.

## డాక్టర్ వైశాలి కేసులో పురోగతి

**వైశాలి కిడ్నాప్ కేసులో కీలక విషయాలు వెల్లడి**

**రిమాండ్ రిపోర్ట్‌లో ప్రస్తావించిన పోలీసులు**



హైదరాబాద్,డిసెంబర్13(సమ సమాజం): టిక్ స్టైల్లో జరిగిన వైశాలి కిడ్నాప్ కేసులో కీలక విషయాలు బయటపెట్టారు పోలీసులు. పరిచయం దగ్గర్నుంచి కిడ్నాప్ వరకు ప్రతీ ఇన్సిడెంట్‌నీ సీన్ టు సీన్ రిమాండ్ రిపోర్ట్‌లో ప్రస్తావించారు. వైశాలికి, నవీన్‌రెడ్డికి అసలెలా పరిచయం ఏర్పడింది. కిడ్నాప్‌కి దారితీసిన పరిణామాలన్నింటినీ అందులో పేర్కొన్నారు. గతేడాది ఓ స్పోర్ట్స్ అకాడమీలో ఇద్దరికీ పరిచయం ఏర్పడింది. ఆ పరిచయాన్ని అడ్డుగా పెట్టుకొని వైశాలితో కలిసి ఫొటోలు తీసుకున్నాడు నవీన్. ఆ తర్వాత, కొద్దిరోజులకే పెళ్లి ప్రస్తావన తెచ్చాడు. తల్లిదండ్రులు ఒప్పుకుంటే చేసుకుంటానంటూ వైశాలి బదులివ్వడంతో.. ఆమె పేరెంట్స్‌ను ఒప్పించేందుకు ప్రయత్నించాడు. అయితే, వైశాలి తల్లిదండ్రులు పెళ్లికి ఒప్పుకోకపోవడంతో కక్ష పెంచుకుని వేధించడం మొదలుపెట్టాడు. వైశాలి పేరెంట్స్ రిజక్ట్ చేయడంతో నవీన్‌రెడ్డిలో ఉన్మాది నిద్రలేచాడు. వైశాలి పేరుతో నకిలీ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ఓపెన్‌చేసిన నవీన్‌రెడ్డి.. ఆమెతో కలిసి దిగిన ఫొటోలను అప్‌లోడ్‌చేసి వైరల్ చేశాడు. 5 నెలలక్రితం వైశాలి ఇంటి ముందు షెడ్డు వేసుకుని వేధించడం మొదలుపెట్టాడు. ఆగస్టు 31న ఫ్రెండ్స్‌తో కలిసి వైశాలి ఇంటి ముందు న్యూసెన్స్ చేశాడు నవీన్‌రెడ్డి. అప్పుడు వైశాలి కంప్లైంట్ ఇవ్వడంపై నవీన్‌పై కేసు నమోదైంది. ఇక, ఈనెల 9న వైశాలికి నిశ్చితార్థం జరుగుతుందని తెలుసుకుని గుంపుతో కలిసి ఎటాక్ చేశాడు. వైశాలినీ కిడ్నాప్ చేశాక బలవంతంగా పెళ్లి చేసుకోవాలన్నదే నవీన్‌రెడ్డి ప్లాన్ అంటూ రిమాండ్ రిపోర్ట్‌లో ప్రస్తావించారు పోలీసులు. అయితే, వైశాలి కిడ్నాప్ గురించి మీడియాలో రావడం, పోలీసులు గాలిస్తున్నట్లు తెలుసుకున్న నవీన్‌రెడ్డి వెనక్కి తగ్గాడు. తన ఫ్రెండ్ సాయంతో వైశాలిని కారులో మన్నెగూడకి పంపించాడు. అక్కడ్నుంచి వైశాలి ఫోన్ చేయడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఇంటికి తీసుకెళ్లినట్టు సీన్ టు సీన్ రిమాండ్ రిపోర్ట్‌లో ప్రస్తావించారు పోలీసులు . అయితే, వైశాలినీ కిడ్నాప్ చేసిన తరువాత తరహాలో నాటకాలాడాడు. కిడ్నాప్‌లో పాల్గొన్న అందరి సెల్ ఫోన్ లను ముందుగానే స్విచ్ ఆఫ్ చేయించాడు నవీన్ రెడ్డి. తన సెల్ ఫోన్‌ని మాత్రం ఆన్‌లో పెట్టాడు నవీన్ రెడ్డి. దాంతో సెల్ ఫోన్ ఆధారంగా విచారణ చేపట్టారు పోలీసులు. అయితే, ఈ కిలాడీ చాలా తెలివిగా తన సెల్ ఫోన్‌ని మరొక వైకిల్‌లో పెట్టి విజయవాడ వైపునకు పంపించాడు. తాను మాత్రం వైశాలిని తీసుకొని నాగార్జునసాగర్ వైపు వెళ్లిపోయాడు. తన వోల్వో కార్లను మాత్రం శంషాబాద్ పరిసర ప్రాంతాల్లోనే తిప్పాడు నవీన్ రెడ్డి. ఆ తరువాత సాగర్‌కు కొద్ది దూరంలో వైశాలిని వదిలి వెళ్లిపోయాడు నవీన్ రెడ్డి. అయితే, ప్రస్తుతం నవీన్ రెడ్డి తమిళనాడు, బెంగళూరు పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నవీన్ రెడ్డితో ఉన్న రుమెన్, సిద్దూ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. నవీన్‌ని పట్టుకునేందుకు 10 స్పెషల్ టీమ్‌లు రంగంలోకి దిగాయి. కాగా, ఇప్పటికే అరెస్టు చేసిన వారి కస్టడీ కోరుతూ కోర్టులో పోలీసులు పిటిషన్ వేశారు.

## 13 బ్యాంకులకు షాకిచ్చిన రిజర్వ్ బ్యాంక్

**నియంత్రణ నిబంధనల ఉల్లంఘనపై చర్యలు**




న్యూఢిల్లీ,డిసెంబర్13(సమ సమాజం): దేశంలోని 13 బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బ్యాంకుల్లో మీకు కూడా ఖాతా ఉంటే అది కస్టమర్లను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోండి. దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఆర్‌బీఐ పలు చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో దేశంలోని 13 సహకార బ్యాంకులపై ఆర్‌బీఐ జరిమానా విధించింది. అందులో ఏయే బ్యాంకుల పేర్లు చేర్చబడ్డాయో పూర్తి జాబితాను తనిఖీ చేయండి. వివిధ నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించినందున, ఈ బ్యాంకులపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. ఈ బ్యాంకులకు రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు జరిమానా విధించారు. శ్రీ కన్యకా నగరి సహకారి బ్యాంక్, చంద్రపూర్ (శ్రీ కన్యకా నగరి సహకారి బ్యాంక్, చంద్రపూర్)కి గరిష్ట జరిమానా విధించబడింది. ఈ బ్యాంకుపై ఆర్బీఐ 4 లక్షల జరిమానా విధించింది. ఇదే కాకుండా వైద్యనాథ్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ బీడ్‌పై కూడా ఆర్బీఐ రూ.2.50 లక్షల జరిమానా విధించింది. అలాగే వై అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్, సతారా, ఇండోర్ ప్రీమియర్ కో–ఆపరేటివ్ బ్యాంక్‌పై కూడా ఆర్‌బిఐ ఒక్కొక్కటి రూ.2 లక్షల జరిమానా విధించింది. అదే సమయంలో మేఘాలయలోని పటాన్ నాగ్రిక్ సహకారి బ్యాంక్, పటాన్, తురా అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్‌పై కూడా రూ. 1.50 లక్షల జరిమానా విధించబడింది. ఈ బ్యాంకులే కాకుండా, నాగ్రిక్ సహకరి బ్యాంక్ మర్యాడిట్, జగదల్పూర్, జిజౌ కమర్షియల్ కోఆపరేటివ్ బ్యాంక్ అమరావతి, తూర్పు, ఈశాన్య సరిహద్దు రైల్వే కో–ఆప్ బ్యాంక్ కోల్‌కతా, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, ఛతర్పూర్, నాగ్రిక్ సహకారి బ్యాంక్ మర్యాడిట్, రాయ్‌ఘర్ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ బిలాస్పూర్, జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ మర్యాడిట్ షాడోల్‌లకు కూడా భారీగా జరిమానా విధించబడింది. రిజర్వ్ బ్యాంక్ ఈ బ్యాంకులన్నింటిపై చర్య తీసుకోవడానికి ప్రధాన కారణం వివిధ నియంత్రణ నిబంధనలు లేకపోవడమేనని, ఈ కారణంగా ఆ బ్యాంకులపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ఆర్బీఐ తెలిపింది.అంతే కాకుండా కస్టమర్లతో జరిపే లావాదేవీలకు ఈ జరిమానాకు ఎలాంటి సంబంధం లేదని ఆర్బీఐ స్పష్టం చేసింది.

## మోదీ పాలనలో ఒక్క ఇంచు భూమి కూడా పోదు



**కాంగ్రెస్ సంస్థకు చైనా నుంచి డబ్బులు!**

**కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు**

న్యూఢిల్లీ,డిసెంబర్13(సమ సమాజం): కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. దేశ భద్రతకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ రాజకీయాలు చేయడం మానుకోవాలని అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్ దగ్గర డిసెంబర్ 9,2022 భారత్– చైనా బలగాల మధ్య ఘర్షణ జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ అంశం ఇవాళ పార్లమెంట్ లో హాట్ టాపిక్ గా మారింది.ఈ క్రమంలోనే కేంద్రంలోని అధికార బీజేపీపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి. భారత్–చైనా సైనికుల మధ్య ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇవాళ లోక్‌సభలో ప్రకటన చేసి, వివరణ ఇచ్చారు. ఆ వెంటనే విపక్ష పార్టీల నేతలు లోక్‌సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ పాలనలో భారతదేశంలో ఒక్క అంగుళం భూమిని కూడా కబ్జా కాలేదని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం ఉన్నంతకాలం ఏ ఒక్కరూ భారత్ లో అంగుళం భూమిని కూడా ఆక్రమించలేదని అన్నారు. అసలు కాంగ్రెస్ నిరసనకు మరో కారణం ఉందని అమిత్ షా ఆరోపించారు. రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌పై ఒక ప్రశ్న జాబితా చేయబడినప్పటీ నుంచి కాంగ్రెస్ ఎంపీలు ఉద్దేశపూర్వకంగా లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయాన్ని అంతరాయం కలిగించారని అన్నారు. రాజీవ్ గాంధీ ఫౌండేషన్ యొక్క ఎఫ్‌సిఆర్‌ఎ రద్దుపై ప్రశ్నను నివారించడానికి కాంగ్రెస్ పార్లమెంటులో సరిహద్దు సమస్యను లేవనెత్తిందని విమర్శించారు. " భారత్– చైనా బలగాల మధ్య ఘర్షణ అంశంపై రక్షణ మంత్రి (రాజ్‌నాథ్ సింగ్) ప్రకటన చేస్తారని చెప్పిన తర్వాత కూడా కాంగ్రెస్ దురదృష్టవశాత్తూ ప్రశ్నోత్తరాల సమయాన్ని అడ్డుకుంది. నేను ప్రశ్నోత్తరాల జాబితాను చూశాను. ప్రశ్న సంఖ్య 5ని చూసిన తర్వాత (కాంగ్రెస్) ఆందోళనను అర్థం చేసుకున్నాను. ఓ కాంగ్రెస్ సభ్యుడు ప్రశ్నించారు.. మేము సమాధానం సిద్ధంగా ఉంచాము.. అయినా సభకు అంతరాయం కలిగించారు. వారు అనుమతిస్తే, 2005–06, 2006–07 మధ్య కాలంలో సోనియాగాంధీ చైర్మన్ గా ఉన్న రాజీవ్ గాంధీ ఫౌండేషన్ చైనా రాయబార కార్యాలయం నుండి రూ.1.35 కోట్ల గ్రాంట్ పొందింది. ఇది %ఖీజ=ూ% ప్రకారం సరికాదని నేను పార్లమెంటులో సమాధానం ఇచ్చి ఉండేవాడిని. కాబట్టి నిబంధనల ప్రకారం, హెూం మంత్రిత్వ శాఖ రెండు నెలల క్రితం ఆ ఫౌండేషన్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది"అని షా అన్నారు. చైనాపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరితో ఉందన్నారు. మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు చైనాపై ఉన్న ప్రేమ వల్లనే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత స్థానం దక్కకుండా పోయిందని అమిత్ షా అన్నారు. 1962లో చైనా వేల హెక్టార్ల భారత్ భూభాగాన్ని లాక్కుందని అన్నారు. తవాంగ్ సెక్టార్ ఘటనను ప్రస్తవిస్తూ.. భారత సైనికులు కొద్దిసేపటికే చైనా సైనికులను తరిమికొట్టారని,భారతదేశంలోని ఒక్క అంగుళం భూమి కూడా ఆక్రమించబడలేదన్నారు. డిసెంబర్ 8–9 మధ్య రాత్రి అరుణాచల్ ప్రదేశ్‌లో మన భారత ఆర్మీ దళాలు చూపిన పరాక్రమానికి నేను వందనం చేస్తున్నాను అని అమిత్ షా అన్నారు.

## మేఘా కృష్ణారెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

(మొదటి పేజి తరువాయి) వేశారు. తాజాగా సుప్రీంకోర్టు అబ్జర్వర్ ను కొనసాగిస్తూ తీర్పు ఇచ్చింది. రూ.630 కోట్లకు ఆస్పత్రిని కొనుగోలుచేస్తే పేదలకు తక్కువ ధరకు వైద్యం ఎలా అందిస్తారని కొందరు డైరెక్టర్లు 'మేఘా'ను ప్రశ్నించారు. మరికొందరు మాత్రం అమ్మకానికి మొగ్గు చూపడంతో ఆస్పత్రి యాజమాన్యం గందరగోళంలో పడింది. ఇటీవలే ఈడీ కూడా ఎన్నారై ఆసుపత్రిలోను, పలువురు డైరెక్టర్ల ఇళ్లల్లోను సోదాలు నిర్వహించింది. అక్రమ నగదు చెలామణిని గుర్తించామని, దీనివల్లే దాడులు చేసి. కొన్ని ఆస్తులు జప్తుచేశామని ఈడీ పేర్కొంది. దాదాపు ఇరవై సంవత్సరాల క్రిందట పేదలకు అధునాతన వైద్యాన్ని అతి తక్కువ ధరలకే అందించాలనే సదుద్దేశంతోపాటు, పేదలకు వైద్యవిద్యను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ఆస్పత్రిని, కళాశాలను ప్రారంభించారు. యాజమాన్యం మధ్య గొడవలు తలెత్తడంతో దాన్ని కైవసం చేసుకోవడానికి మేఘా కృష్ణారెడ్డితోపాటు పలువురు పారిశ్రామికవేత్తలు ప్రయత్నించినప్పటికీ సఫలం కాలేకపోయారు.



## ఘాట్ రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించారా?

(మొదటి పేజి తరువాయి) కొండగట్టు నుంచి పాదయాత్రను ప్రారంభించిన బండి.. ఘాట్ రోడ్డు వద్ద ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఆ దుర్ఘటనలో చనిపోయిన వారి ఫ్లెక్సీలను పరిశీలించారు. ఆ దుర్ఘటన జరిగినప్పుడు ఎదుర్కొన్న ఇబ్బందులను బాధితులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో 64 మంది చనిపోతే కనీసం పరామర్శించాలన్న విషయాన్ని నిర్లక్ష్యం చేయడం పట్ల బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చనిపోయిన వారిని పరామర్శించని కేసీఆర్ కొండగట్టు అభివృద్ధికి రూ. 100 కోట్లు ప్రకటిస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబం ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు. "కొండగట్టు బాధితులను సీఎం ఆదుకుంటే పాలాభిషేకం చేస్తా.. కొండగట్టు ప్రమాద బాధితులకు ఇప్పటికీ ఆర్థికసాయం అందలేదు. మరణించిన వారి కుటుంబాలను కేసీఆర్ పరామర్శించలేదు. కొండగట్టు వద్దప్రమాద నివారణకు చర్యలు శూన్యం. గోడ నిర్మాణం మినహా ప్రమాద నివారణకు చర్యలు తీసుకోలేదని అన్నారు.



## న్యూ ఇయర్ వేడుకల్లో యధావిధిగా ఆంక్షలు



(మొదటి పేజి తరువాయి) ఇవ్వొద్దని ఆమె సూచించారు. ఎంట్రీ దగ్గర ప్రతి ఒక్కరి ఏజ్‌ను చెక్ చేస్తూ వారి ఐడెంటిటీ కార్డును పరిశీలించాలన్నారు. కపుల్స్ వెంట మైనర్లను ఈవెంట్లకు అనుమంతిచవద్దని ఆమె చెప్పారు. ప్రతి ఈవెంట్ ఆర్గనైజర్ పచట్టప్రకారం ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద, పార్కింగ్ ఏరియాలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అసభ్యకరమైన డ్రెస్‌లు, డ్యాన్సులకు పర్మిషన్ లేదన్నారు. మైనర్లకు లిక్కర్ అందించవద్దని, లిక్కర్ ఏర్పాటు చేసే ఈవెంట్ ఆర్గనైజర్లు పార్టీకి వచ్చిన కస్టమర్లకు క్యాబ్ సర్వీస్‌తో పాటు డ్రైవర్లను ప్రొవైడ్ చేయాలన్నారు. చుట్టుపక్కల ఉన్న వారికి ఇబ్బంది లేకుండా డీజే ఏర్పాటు చేసుకోవాలని.. సౌండ్ 45 డెసిబెల్స్ కంటే మించకూడదని హెచ్చరించారు. సమావేశంలో పోలీసు అధికారులు, ఈవెంట్ ఆర్గనైజర్లు, పబ్, బార్, రెస్టారెంట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో 10 కోట్ల లక్షల రుణాలు మాఫీ



(మొదటి పేజి తరువాయి) చేస్తున్నాయి. ఆ తర్వాత వీటిని మొండి బకాయిల పేరుతో రైటప్ చేస్తూ బడా బాబులను రుణాల నుంచి విముక్తి కనిపిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. అయితే బ్యాంక్ అధికారుల కమిషన్ల పేరుతో పెద్ద మొత్తంలో బడాబాబుల నుంచి డబ్బులు తీసుకొని వారి నుంచి తిరిగి రుణాలు వసూలు చేయడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇక తాజాగా గడిచిన ఐదేళ్లలో 10 లక్షల 9వేల 511 కోట్ల మేర మొండి బాకీలను బ్యాంకులు సాంకేతికంగా రద్దు చేసినట్లు రాజ్యసభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలియజేయడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గతంలోనూ బ్యాంకులు పలుసార్లు లక్షల కోట్ల రుణాలను రైటప్ చేసి విజయ్ మల్యా లాంటి బడా బాబులకు ఊరట కల్పించాయి. నాలుగేళ్ల కాలంలో మొండి బకాయిలుగా ఉన్న రుణాలను బ్యాంకులు రైటప్ చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఈ రుణాలను రైటప్ చేసినప్పటికీ తిరిగి రివకరీ చేయనున్నట్లు ప్రకటించారు. గడిచిన ఐదేళ్లలో 1.32 లక్షల కోట్లు సహా మొత్తం 6.59 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు రికవరీ చేసినట్లు వెల్లడించారు. అయితే మొండి బకాయిలు రికవరీ కాకపోవడానికి బ్యాంకు అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని నిర్ధారణ అయిందన్నారు. గత ఐదేళ్లలో 3వేల 312 మంది బ్యాంకు అధికారులను మొండి బకాయిలకు జవాబుదారీగా చేస్తూ చర్యలు తీసుకోవడం జరిగిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఏది ఏమైనా బ్యాంకులు మాత్రం బడా బాబుల విషయంలో ఒకలా.. సామాన్యుల విషయంలో మరోలా వ్యవహరిస్తున్న బ్యాంకులకు 'జోహర్లు' అర్పించాల్సిందేనంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు.

## భారత్-చైనా సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం

(మొదటి పేజి తరువాయి) తవాంగ్,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): భారత్ - చైనా సరిహద్దుల్లో ఈమధ్య జరిగిన ఘర్షణను దృష్టిలో పెట్టుకొని.. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ యుద్ధ విమానాలు అరుణాచల్ ప్రదేశ్‌పై కంబాట్ ఎయిర్ పాట్రోల్స్ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఒక రకంగా ఇది చైనాకి హెచ్చరిక అనుకోవచ్చు. ఈ యుద్ధ విమానాలు గాల్లో రయ్యిన దూసుకెళ్తాయి. ఆ శబ్దం భరించలేనంతగా ఉంటుంది. వీటిని చూసైనా చైనా సైన్యం వెనక్కి తగ్గాలనే ఉద్దేశంతో ఇలా చేస్తున్నట్లు సమాచారం. సరిహద్దు అవతల చైనా కూడా ఇదే విధంగా యుద్ధ విమానాలను నడుపుతోంది. ఈమధ్య కొన్ని వారాలుగా అవి గాల్లో అప్పుడప్పుడూ చక్కర్లు కొడుతున్నాయి. అందుకే గట్టిగా బదులిస్తున్నట్లు తెలిసింది. భారత్ - చైనా సరిహద్దు అయిన అరుణాచల్ ప్రదేశ్ .. తవాంగ్ లో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణ తలెత్తిన అంశంపై ఇవాళ లోక్‌సభ దద్దరిల్లుతోంది. దీనిపై చర్చ జరపాలని విపక్షాలు పట్టుపడుతుంటే.. దీనిపై మధ్యాహ్నం రాజ్యసభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వివరణ ఇస్తారని ప్రభుత్వం తెలిపింది. అయినా విపక్షాలు వెనక్కి తగ్గట్లేదు. ఘర్షణల్లో రెండువైపులా సైనికులకు గాయాలయ్యాయని రాజ్‌నాథ్ తెలిపారు. భారత భూభాగంలోకి చైనా సైనికులు వచ్చేందుకు యత్నించారనీ.. మన సైనికులు వారి ప్రయత్నాన్ని తిప్పికొట్టారని లోక్‌సభలో తెలిపారు. మన సైనికుల్లో ఎవరికీ గాయాలు కాలేదని ఆయన తెలిపారు. డిసెంబర్ 9, 2022న సైనికుల మధ్య జరిగిన ఘర్షణలో 30 మంది భారత జవాన్లు గాయపడినట్లు పలు వార్తా పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఈ ఘర్షణ అంశంపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్.. ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహన్, ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, నేవి చీఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్, ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి పాల్గొన్నారు.



## రూ.2000 నోట్లను నిలిపివేయాలి

(మొదటి పేజి తరువాయి) రద్దును ప్రకటించింది. దీని కింద 500 మరియు 1,000 రూపాయల నోట్లను చట్టవిరుద్ధమని ప్రకటించి, చెలామణి నుండి తొలగించారు. కొన్ని రోజుల తర్వాత ప్రభుత్వం వాటి స్థానంలో రూ.500, రూ.2000 కొత్త నోట్లను విడుదల చేసింది. గత మూడేళ్లుగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) రూ.2000 నోట్ల ముద్రణను నిలిపివేసిందని, నకిలీ రూ.2000 నోట్లు పెద్దఎత్తున పట్టుబడుతున్నాయని బీజేపీ ఎంపీ మోదీ పేర్కొన్నారు. ప్రజలు 2000 నోట్లను పెద్ద ఎత్తున నిల్వ చేసుకున్నారని సుశీల్ కుమార్ మోదీ అన్నారు. ఇది అక్రమ వ్యాపారంలో మాత్రమే ఉపయోగించబడుతుందని అన్నారు. కొన్ని చోట్ల నలుపు రంగులో కూడా లభిస్తూ ప్రీమియంతో విక్రయిస్తున్నారని అన్నారు. మాదక ద్రవ్యాలు, మనీలాండరింగ్ మరియు ఉగ్రవాదానికి ఆర్థిక సహాయంతో సహా అనేక నేరాలలో ఈ నోట్లను విస్తృతంగా ఉపయోగిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రపంచంలోని అన్ని ఆధునిక ఆర్థిక వ్యవస్థల్లోనూ పెద్ద నోట్ల చలామణి నిలిచిపోయిందని మోదీ అన్నారు. అమెరికాలో గరిష్టంగా 100 డాలర్లు ఉన్నాయని, 1000 డాలర్ల నోట్లు కూడా లేవని చెప్పారు. చైనా, కెనడా, ఆస్ట్రేలియా, యూరోపియన్ యూనియన్‌లలో గరిష్టంగా 200 నోట్ల విలువ మాత్రమే ఉందని సుశీల్ కుమార్ మోదీ అన్నారు. ఇండోనేషియా వద్ద కేవలం పాకిస్థాన్, శ్రీలంక వంటి దేశాల్లో మాత్రమే రూ.5,000 నోట్లు ఉన్నాయని బీహార్ మాజీ ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన సుశీల్ కుమార్ మోదీ అన్నారు. భారత్‌లో ఇప్పుడు 2000 నోట్ల చలామణికి ఎలాంటి సమర్థన లేదని చెప్పారు. ప్రోత్సహిస్తోందని.. కాబట్టి రూ.2000 నోట్లను దశలవారీగా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని తెలిపారు. నల్లధనాన్ని నిషేధించాలంటే 2వేల నోటును వెంటనే నిషేధించాలని అన్నారు.

## హైదరాబాద్ లో రెచ్చిపోయిన ప్రేమోన్మాది

(మొదటి పేజి తరువాయి) ప్రేమించడం లేదని, వేరే వాళ్లతో క్లోజ్ గా వుంటుందని, చెప్పిన మాట వినడం లేదని ఇలా కారణం ఏదైనా చివరకు అమ్మాయిలు బలవుతున్నారు. ఇక తాజాగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో దారుణం చోటు చేసుకుంది. మియాపూర్ ఆదిత్యనగర్ లో ప్రేమోన్మాది రెచ్చిపోయాడు. ప్రియురాలిపై సందీప్ అనే యువకుడు కత్తితో విచక్షణ రహితంగా దాడి చేశాడు. యువకుడి దాడిని అడ్డుకోబోయిన యువతీ తల్లిపై కూడా నిందితుడు దాడి చేశాడు. ప్రస్తుతం యువతీ, ఆమె తల్లి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తుంది. వారిని హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందిస్తున్నట్టు తెలుస్తుంది. కాగా దాడికి పాల్పడిన యువకుడు సందీప్ విశాఖకు చెందిన వ్యక్తిగా తెలుస్తుంది. ప్రేమ పేరుతో సందీప్ యువతిని తరచూ ఇబ్బంది పెట్టేవాడిని. అమ్మాయి ఫోన్ నెంబర్లు మార్చినా కానీ ఆ నెంబర్ తెలుసుకొని మరి యువతికి మెసేజ్ లు చేసేవాడు. అయితే గతంలో సందీప్ కు ఆ యువతికి నిశ్చితార్థం జరిగినట్లు తెలుస్తుంది. కానీ కొన్ని కారణాల వల్ల అది వద్దనుకుని మరొకరితో పెళ్లి సంబంధం కుదుర్చుకున్నారు. ఈ క్రమంలోనే రెచ్చిపోయిన సందీప్ ఆగ్రహంతో యువతిపై, ఆమె తల్లిపై కత్తితో దాడి చేశాడు. కాగా విశాఖ పట్టణంలోని రేపల్లెకు చెందిన సందీప్ హైదరాబాద్ కు వచ్చాడు. ఈ క్రమంలో యువతితో మాట మాట పెరిగింది. దీనితో సందీప్ కోపం కట్టలు తెంచుకుంది. క్షణికావేశంలో కత్తితో యువతిపై విచక్షణా రహితంగా దాడి చేశాడు. ఈ దాడిలో ఆమె పొట్ట, మెడ భాగంలో తీవ్ర గాయాలు అయ్యాయి. తన కూతురిపై దాడి చేస్తున్నాడని అడ్డం పోయిన ఆమె తల్లిపై కూడా సందీప్ దాడి చేశాడు. ఈ దాడిలో యువతి ఆమె తల్లి తీవ్రంగా గాయపడగా..ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం యువతి తల్లి విషమించినట్లు తెలుస్తుంది. వారిపై దాడి చేసిన సందీప్ అనంతరం తనపై తానే దాడి చేసుకున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం నిందితుడు కూడా చికిత్స పొందుతున్నట్టు తెలుస్తుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దీనికి సంబంధించి అన్ని కోణాల్లో విచారణ ప్రారంభించారు.

## బిఆర్ఎస్ కార్యాలయంలో హోమాలు

### ప్రారంభమైన రాజశ్యామల యాగం



(మొదటి పేజి తరువాయి) తొలిసారి. సీఎం కేసీఆర్‌కు ఢిల్లీ విమానాశ్రయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, లోక్‌సభలో బీఆర్ఎస్ పక్ష నేత నామా నాగేశ్వర్‌రావు, ఎంపీలు సంతోష్‌కుమార్, దీవకొండ దామోదర్‌రావు, కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, రంజిత్‌రెడ్డి, పీ రాములు, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, పార్థసారథిరెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తదితరులు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి బీఆర్ఎస్ మద్దతుదారులు తరలివచ్చే అవకాశం ఉన్నది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ విధి విధానాలను కూడా కేసీఆర్ ప్రకటించే అవకాశం ఉన్నది. ఢిల్లీలో పార్టీ కార్యాలయం ప్రారంభం సందర్భంగా మంగళ, బుధవారాల్లో యాగాలు, పూజాదికాలు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ విజయవంతం కావాలని, దేశం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ సీఎం కేసీఆర్ రాజశ్యామల యాగం తలపెట్టారు. టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం సందర్భంగా ఢిల్లీ విమానాశ్రయం నుంచి సర్దార్‌పటేల్ రోడ్డు, వసంతవిహార్, తెలంగాణభవన్, తుగ్లక్‌రోడ్డు తదితర ప్రాంతాలన్నీ గులాబీమయం అయ్యాయి. బీఆర్ఎస్ పేరుతో పెద్ద ఎత్తున హోర్డింగ్‌లు, స్వాగత తోరణాలు ఏర్పాటుచేశారు.

## శబరిమలలో ప్రతీరోజూ 90వేల మందికే అనుమతి

(మొదటి పేజి తరువాయి) మాత్రమే అనుమతించాలని నిర్ణయించింది. అయితే, దర్శనం సమయాన్ని గంటపాటు పొడిగించింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని పతనంతిట్ట జిల్లాలోని శబరిమల వద్ద ప్రతీరోజూ 90వేల మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం కల్పించేలా సమావేశంలో నిర్ణయించినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ) చైర్మన్ కె. అనంతగోపాల్ తెలిపారు. కేరళ హైకోర్టు సూచన మేరకు దర్శనం వేళలుసైతం పెంచారు. రోజూ ఉదయం దర్శన సమయాలను తెల్లవారు జామున 3 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, మధ్యాహ్నం సమయంలో మధ్యాహ్నం 3గంటల నుంచి రాత్రి 11.30 గంటల వరకు భక్తుల దర్శనానికి అనుమతించాలని సమావేశంలో నిర్ణయించినట్లు టీడీబీ అధ్యక్షులు తెలిపారు. అంతకుముందు ఉదయం 3 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 11 గంటల వరకు ఆలయాన్ని తెరిచి ఉంచేవారు. ఇదిలాఉంటే.. నవంబర్ 17న ప్రారంభమైన 41రోజుల మండల పూజా ఉత్సవాలు డిసెంబర్ 27న ముగుస్తాయి. ఆ తర్వాత 14జనవరి 2023న ముగిసే మకరవిళక్కు పుణ్యక్షేత్రం కోసం మళ్లీ డిసెంబర్ 30న ఆలయాన్ని తెరవనున్నారు. పుణ్యక్షేత్రం 20 జనవరి 2023న మూసివేయడం జరుగుతుంది. గత రెండేళ్లుగా కరోనా కారణంగా ప్రతీరోజూ 30వేల మంది భక్తులనే అనుమతించేవారు. ఈ ఏడాది అయ్యప్ప దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పై ఎటువంటి పరిమితులు లేకపోవటంతో నిత్యం భారీ సంఖ్యలో అయ్యప్ప భక్తులు ఆలయాన్నిసందర్శించేందుకు బారులు తీరుతున్నారు. ఇదిలా వుండగా రైలులో బెర్తుల విషయంలో అయ్యప్ప భక్తులు, బిహార్‌కు చెందిన వారికి మధ్య సోమవారం రాత్రి ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది.(12511) రాప్తిసాగర్ ఎక్స్‌ప్రెస్ రైలు కృష్ణాకెనాల్ రైల్వే జంక్షన్‌కు రాగానే రైలులోని అయ్యప్ప భక్తులు చైన్‌లాగి నిలిపివేశారు. తాము రిజర్వు చేసుకున్న బెర్తులను బిహార్‌కు చెందిన వ్యక్తులు స్వాధీనం చేసుకుని ఖాళీ చేయకపోవడంతో ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం చేసుకోవడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. ఇరువర్గాలు బాహాబాహీకి దిగాయి. దీంతో ఆర్పీఎఫ్ పోలీసులు రంగంలోకి దిగారు. వారితో పాటు తాడేపల్లి పోలీసులు కూడా రైల్వేస్టేషన్‌కు చేరుకుని ఇరువర్గాల మధ్య ఘర్షణ నివారించే ప్రయత్నం చేశారు. దాదాపు 58 నిమిషాల పాటు రైలు కృష్ణాకెనాల్ రైల్వే జంక్షన్‌లో నిలిచిపోయింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను శాంతింపజేశారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

### తడిసి ముద్దయిన భాగ్యనగరం

హైదరాబాద్,డిసెంబర్13(సమ సమాజం): రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గత నాలుగైదు రోజుల నుంచి నగర వ్యాప్తంగా చల్లని గాలులు వీస్తున్న సంగతి తెలిసిందే. ఆదివారం రాత్రి, సోమ, మంగళవారాల్లో తెల్లవారుజామున వర్షం కురిసింది. మరోసారి మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి భాగ్యనగరం తడిసి ముద్దయింది. మధ్యాహ్నం సమయంలో ఎండ దంచికొట్టింది. నాంపల్లి, కోఠి, అబిడ్స్, లక్డీకాపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, మాదాపూర్, మెహిదీపట్నం, లంగర్ హౌజ్, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఫలక్‌నూమా, చార్మినార్, నాచారం, తార్నాక, హబ్సిగూడ, రాంనగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, ముషీరాబాద్, సికింద్రాబాద్, ప్యారడైజ్, బేగంపేట్, సనత్ నగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. వర్షం కారణంగా హైదరాబాద్ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో పోలీసులు క్రమబద్ధీకరించారు. లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరింది.



## బీఆర్ఎస్ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల తొలగింపు

(మొదటి పేజి తరువాయి) ప్రధాన మార్గం, వీఐపీలు తిరిగే ప్రాంతం కావడంతో వాటిని తొలగించామని ఎన్డీఎంసీ అధికారులు తెలిపారు. అంతేగాక, ఫ్లెక్సీలు, హోర్డింగులు పెట్టుకునేందుకు బీఆర్ఎస్ నేతలు అనుమతి కూడా తీసుకోలేదని తెలుస్తోంది. మరోవైపు, బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముందు రుత్వికులు యాగాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సీఎం కేసీఆర్ కుటుంబసమేతంగా ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి బీఆర్ఎస్ ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఢిల్లీ చేరుకున్నారు. మంగళవారం ఉదయం గణపతి పూజతో రుత్వికులు యాగం మొదలుపెట్టారు. 12 మంది రుత్వికుల ఆధ్వర్యంలో పూజ, యాగాలు, పుణ్యాహవాచనం, యాగశాల సంస్కారం, యాగశాల ప్రవేశం, చండి పారాయణం, మూల మంత్ర జపాలు నిర్వహిస్తున్నారు. బుధవారం నవచండి హోమం, రాజశ్యామల హోమం.. ఇతర పూజా కార్యక్రమాలు పూర్ణాహుతి కార్యక్రమం చేపట్టాలన్నారు. కాగా, ఢిల్లీలోని సర్దార్ పటేల్ మార్గ్‌లోని అద్దె భవనంలో బీఆర్ఎస్ తాత్కాలిక జాతీయ కార్యాలయాన్ని బుధవారం మధ్యాహ్నం 12.36 గంటలకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేడీఎస్ నేత కుమారస్వామి, సమాజ్ వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, రైతు నాయకుడు రాకేష్ టికాయత్ సహా పలువురు నేతలు, రైతు సంఘాల నేతలు కూడా హాజరుకానున్నట్లు తెలుస్తోంది.







# చలన చిత్రం




## తెలుగు రాష్ట్రాల్లో అవతార్ 2 హంగామా

ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేమికులు వేయికళ్లతో ఎదురుచూస్తోన్న అవతార్ 2 (ది వే ఆఫ్ వాటర్) మరో మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. శుక్రవారం (డిసెంబర్16) ఈ విజువల్ గ్రాండియర్ థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. 250 మిలియన్ డాలర్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రంలో ప్రతి ఫ్రేమ్ ఒక అద్భుతం అంటున్నారు మేకర్స్. జేమ్స్ కామెరూన్ డైరెక్షన్ లో ప్రపంచం లో మొదటిసారిగా అండర్ వాటర్ మోషన్ క్యాప్చర్ టెక్నిక్ ని ఈ అవుతార్ సీక్వెల్లో వాడారు. దీనికోసం 34 లక్షల లీటర్ల నీటి తో ఒక పెద్ద పూల్ క్రియేట్ చేసి అందులో చిత్రీకరించారు. ఈ చిత్రీకరణ కోసం సోని ఒక సరికొత్త కెమెరా ని తీసుకొచ్చింది. అవతార్ పార్ట్ వన్ చూసిన ప్రేక్షకులు అదే ఎక్స్‌పెక్టేషన్స్‌తో ఈ సీక్వెల్ కోసం వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ కూడా పూర్తయ్యాయి. ఈ హాలీవుడ్ మూవీ ఇంగ్లిష్, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అవతార్2 విడుదల కానుంది. ఇదిలా ఉంటే విజయవాడ నగరంలో శైలజ థియేటర్లో ముంబై నుంచి ఈ కోసం ప్రత్యేకించి ఒక స్క్రీన్ ని తీసుకొచ్చారు..2.6 గైన్ నుండి 3.8 గైన్ స్క్రీన్ గా అప్డేట్ చేశారు శైలజ థియేటర్ నిర్వాహకులు. ఈ అవతార్ ని ఇలాంటి స్క్రీన్ లో చూస్తే మంచి థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ వస్తుందని శైలజా థియేటర్ నిర్వాహకులు అంటున్నారు. ప్రమోషన్ లో భాగంగా అవతార్ వేషధారణతో వేసిన అవతారం చూపరులను ఆకట్టుకుంటుంది. కాగా జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన అవతార్ 2009లో విడుదలైంది. ఇందులో జో సల్దానా, సామ్ వర్తింగ్టన్, సిగౌర్నీ వీవర్, లాజ్ అలోన్సో నటించారు. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా కనీవినీ ఎరుగని కలెక్షన్లు సాధించింది. ఇప్పుడు దీనికి కొనసాగింపుగానే అవతార్ 2 (ది వే ఆఫ్ వాటర్) రిలీజ్ కానుంది




## 'ఆర్ ఆర్ ఆర్' పై శేఖర్ కపూర్ ఆసక్తికర వ్యాఖ్యలు!


ఆర్ ఆర్ ఆర్' చిత్రాన్ని ఆస్కార్ బరిలో దించేదుకు రాజమౌళి ఎంతలా శ్రమిస్తున్నాడో చూస్తునే ఉన్నాం. భారత్ నుంచి నామినేట్ చేయకపోయినా...జనరల్ కేటగిరి విభాగంలో రేసులో దించి సక్సెస్ దిశగా అడుగులేస్తున్నారు. ఆస్కార్ ముందు బహుకరించే అవార్డులు అందుకుంటూ ఆస్కార్ పై అంచనాలు అంతకంతకు పెంచేస్తున్నారు. ఈ అవార్డులు అందుకున్న వారంతా ఆస్కార్ అవార్డు విన్నర్లగా నిలిచిన వారే. దీంతో రాజమౌళి ఆస్కార్ అందుకుంటాడని అభిమాను ఆశలు రెట్టింపు అవుతున్నాయి. ఆర్ఆర్ ఆర్ ఆర్ ఆస్కార్తో ఇండియాకి తిగిరి రావాలని అభిమానులు సహా ప్రేక్షకులంతా పూజలు చేస్తున్నారు. ఇలా ఓవైపు రాజమౌళి శక్తి వంచన లేకుండా కృషి చేస్తుంటే? మెచ్చుకోక పోగా పనిగట్టుకుని విమర్శించే వాళ్లెంతో మంది. యుద్ధం చేతగాని వాడే ధర్మం గురించి మాట్లాడుతాడు అని ఓ సినిమాలో డైలాగ్ లా చేతగాని వాళ్లంతా ఆర్ ఆర్ ఆర్ ని ఎలా డీగ్రేడ్ చేయాలా ? అని కంకణం కట్టుకుని కూర్చున్నారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఓ రాయి వేసి వెళ్తున్నారు. ముఖ్యంగా బాలీవుడ్...కోలీవుడ్ నుంచి కొందరైతే ఆర్ ఆర్ ఆర్ విషయంలో కుచించకుపోతున్నట్లే కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా బాలీవుడ్ దర్శకుడు శేఖర్ కపూర్ ఆర్ ఆర్ ఆర్ ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. బాలీవుడ్ విమర్శకులకు ఆయన సమాధానం ఓ చెంపు పెట్టులా నిలిచింది. 'ఆర్ ఆర్ ఆర్' ని బెస్ట్ పిక్చర్స్ విభాగంలోనే అవార్డుకి ఎంపిక చేయాలని..నాన్ ఇంగ్లీష్ విభాగంలో కాదని అభిప్రాయపడ్డారు. దీంతో కొంత మంది బాలీవుడ్ ఉద్దండులు నోట్లో పచ్చి వెలక్కాయ పడినట్లు అయింది. డైరెక్టర్ గా రాజమౌళి పనితనాన్ని ప్రశంసించకపోయినా ఆర్ ఆర్ ఆర్ రూపంలో బయట పెట్టిన ఆయన వ్యాఖ్యలకు కొంత మందికి సౌండ్ లేదు. పరోక్షంగా రాజమౌళిని చూసి మనోళ్లు కొంతైన నేర్చుకోవాలని చెప్పకనే చెప్పినట్లు అయింది. మరి అమెరికాలో స్థిరపడిన ఆ బాలీవుడ్ ఉద్దండుడు శేఖర్ కపూర్ వ్యాఖ్యలపై ఎలా రియాక్ట్ అవుతాడో చూడాలి.

## జాన్వీ అందాల వెలుగులు



అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ సినిమాలతో కంటే కూడా ఫొటో షూట్స్ తో ఎక్కువ పాపులారిటీ దక్కించుకుంది. బాలీవుడ్ లో వరుసగా సినిమాల్లో నటిస్తున్న జాన్వీ కి ఇప్పటి వరకు కమర్షియల్ గా ఏ ఒక్క సినిమా తో కూడా సక్సెస్ దక్కలేదు. హీరోయిన్ గా జాన్వీ కపూర్ కు వస్తున్న గుర్తింపు కంటే కూడా ఫొటో షూట్స్ తోనే ఎక్కువ అనడంలో సందేహం లేదు. తాజాగా జాన్వీ కపూర్ మాల్దీవ్స్ లో హాలీడేస్ ను ఎంజాయ్ చేస్తోంది. స్నేహితులు మరియు సన్నిహితులతో కలిసి అక్కడ విహార యాత్రలో ఉన్న ఈ అమ్మడు అక్కడ నుండి ఫొటో షూట్స్ తో అందాలు ఆరబోసి తన అభిమానులకు షేర్ చేస్తూనే ఉంది.. ఎప్పటిలాగే తన ఫొటోలతో వైరల్ అవుతూనే ఉంది.తాజాగా జాన్వీ షేర్ చేసిన ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ అందాల ఆరబోత కు మాల్దీవ్స్ లో ఉన్న చిమ్మ చీకటిలో కూడా వెలుగులు విరజిమ్ముతున్నట్లుగా అందంగా ఉంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. మినీ షార్ట్ వేసుకుని నడుము నాభి అందాలను చూపిస్తూ పర్పుల్ కలర్ టాప్ ధరించిన జాన్వీ కపూర్ లుక్ అదిరింది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. జాన్వీ కపూర్ ఇన్నాళ్లు బాలీవుడ్ సినిమాలకే పరిమితం అయ్యింది. హిందీ సినిమాలు మరియు వెబ్ సిరీస్ లో మాత్రమే నటిస్తూ ఉన్న ఈ అమ్మడు సౌత్ ఇండియన్ సినిమాల్లో నటించేందుకు ఓకే చెప్పింది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం రామ్ చరణ్ హీరోగా బుచ్చి బాబు దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమాలో జాన్వీ కపూర్ ను హీరోయిన్ గా నటించేందుకు ఓకే చెప్పిందట. ముందు ముందు టాలీవుడ్ లో జాన్వీ కపూర్ చాలా సినిమాలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్టీఆర్ సినిమాలో కూడా జాన్వీ కపూర్ నటించే అవకాశం ఉందంటూ గతంలో వార్తలు వచ్చాయి. కానీ రామ్ చరణ్ సినిమాకు జాన్వీ ముందు కమిట్ అయ్యిందనే వార్తలు వస్తున్నాయి.

## చిక్కి పోయిన రకుల్ ప్రీత్



ప్రస్తుతం తెలుగులో పెద్దగా ఆఫర్స్ లేని రకుల్ ప్రీత్ హిందీలో తాజాగా ఛత్రివాలి అనే ఓ బోల్డ్ సినిమాను చేసింది. ఆ మధ్య ఈ సినిమాకు సంబంధించి ఫస్ట్ లుక్ కూడా విడుదలై మంచి రెస్పాన్స్‌ను దక్కించుకుంది. ఈ సినిమాలో రకుల్ కండోమ్ క్వాలిటీ చెక్ చేసే పాత్రలో నటిస్తోంది. ప్రముఖ నిర్మాత రోనీ స్క్రూవాలా నిర్మించారు. ఇక ఈ చిత్రం విడుదలపై మరో అప్ డేట్ వచ్చింది. ఈ సినిమా డైరెక్ట్‌గా %ఙు%లో స్ట్రీమింగ్ కానుందని అధికారిక ప్రకటన విడుదలకానుంది. ఈ సినిమా జీ5 ఓటీటీలో జనవరి 20న స్ట్రీమింగ్ కానుందని సమాచారం. చూడాలి మరి ఈ సినిమా ఎలాంటీ రెస్పాన్స్‌ను దక్కించుకోనుందో.. అది అలా ఉంటే రకుల్ ప్రీత్ సింగ్ పరిస్థితి ఏం బాగాలేదని అంటున్నారు. ప్రస్తుతం అవకాశాల్లేక ఆమె సతమతమవుతున్నారని తెలుస్తోంది. దీంతో రెమ్యూనరేషన్ ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విషయం ఏమంటే.. రకుల్ రెమ్యూనరేషన్ విషయంలో కాస్తా సడలింపు ఇచ్చారట. ఒక్కసారిగా కాకుండా.. రోజురోజుకు.. అంటే డైలీ పేమెంట్స్ విధానంలోకి వచ్చారట. ఒకప్పుడు హీరోయిన్‌గా నటించడానికి ఆమె ఒక్కో సినిమాకు కోటి 50 లక్షల వరకు అందుకున్నారట. కాగా ప్రస్తుతం డైలీ పేమెంట్స్ విధానంలో భాగంగా.. రోజుకు మూడు లక్షలు వరకు తీసుకుంటున్నారట రకుల్.. అయితే ఈ విషయంలో అధికారిక సమాచారం తెలియాల్సి ఉంది. ఇక రకుల్ ప్రస్తుతం తెలుగులో ఎలాంటీ సినిమాలు చేయడం లేదు. రకుల్ ప్రీత్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తెలుగుతో పాటు అటు హిందీలోను తన సత్తాను చాటుతున్నారు. అందులో భాగంగా అక్కడ పలుచిత్రాల్లో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆమె తాజాగా అక్కడ అజయ్ దేవగన్, సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రలో వచ్చిన థాంక్ గాడ్‌లో నటించారు. ఈ సినిమా ఆ మధ్య విడుదలై పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఇక వీటితో పాటు ఓ తమిళ సినిమా, మరో హిందీ సినిమాలో నటిస్తున్నారు. రకుల్ నటించిన మరో లేటెస్ట్ సినిమా రన్ వే 34. ఈ సినిమా తాజాగా విడుదలై పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఇక అది అలా ఉంటే రకుల్ తాజాగా తన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. ఆ పోస్ట్‌లో ఆమె స్విమ్మింగ్ పూల్ పక్కన నిల్చోన్న ఓ ఫోటోను పంచుకున్నారు. దీంతో రకుల్ ప్రీత్‌సింగ్ పాత్రల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తుంది. ఇక ఇటీవల టాలీవుడ్ డ్రగ్ కేసులో రకుల్‌ను అధికారులు ప్రశ్నించిన సంగతి తెలిసిందే. అది అలా ఉంటే రకుల్ ఓ వైపు తెలుగులో నటిస్తూనే హిందీలో కూడా అప్పుడప్పుడు మెరుస్తోంది. రకుల్ ఇటీవల తెలుగులో విడుదలైన కొండపొలం సినిమాలో నటించింది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA, Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**, RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in